
## రైతుభరోసా పథకం కింద 5116మంది రైతుల ఖతాల్లోకి 4.61కోట్ల రూపాయలు

.మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, ప్రభాతవార్త.** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో రైతుభరోసా పథకం కింద 5,116మంది రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా నిధులు 4.61కోట్ల రూపాయలు జమ అయినట్లు మేడ్చల్ కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి పేర్కొన్నారు. సోమవారం వరకు రైతుల ఖాతాల్లోకి జమ అయిన రైతుభరోసా నిధులను ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ కంటే ముందుగానే రైతులు పంటలు సాగు చేసుకోవటానికి పెట్టుబడిగా ఆర్థిక సహాయంను రైతుభరోసా అందించటం జరుగుతుందన్నారు. విడతల వారీగ రైతుభరోసా రైతుల ఖాతాల్లో రూపాయలు జమ అవుతున్నట్లు కలెక్టర్ వివరించారు. వ్యవసాయానికి రైతు పెట్టుబడి భారం తగ్గించటానికి ఉత్పాదకతను పెంచుకోవటానికి రైతుభరోసా దోహదపడుతుందని కలెక్టర్ వివరించారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వ రైతుభరోసా నిధులు అందించటం జరుగుతుందని, రైతాంగం సంతోషంలో ఉన్నట్లు కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## భూ యాజమాన్య హక్కులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి



**వికారాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** తరాలుగా సాగు చేసుకుంటున్న భూమిపై యజమాన్య హక్కులు కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్‌మాదిగవినతిపత్రం సమర్పించారు. బొంరాస్‌పేట్ మండలం దుప్చర్ల గ్రామం దళితరైతులు దాదాపుగా 200సంవత్సరాల నుంచి దుప్చర్ల గ్రామంలోగలపెద్దవాగు సమీపాన దాదాపుగా 40ఎకరాలమిగులు భూమిని సాగు చేసు కుంటున్నారు.

ఈ నిరుపేదలు వాళ్ళ పూర్వికులు నుండి వారసత్వంగా సాగు చేసుకుని బ్రతుకుతూ నాటి నుంచి నేటి వరకు యాజమాన్యపు హక్కుల కోసం తిరగని ప్రభుత్వ కార్యాలయాలు లేవని పేర్కొన్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పంధించి వారికి భూ యాజమాన్య హక్కులు కల్పించేలా కృషి చేయాలని వినతిపత్రంలో కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ ఉన్నారు.

## మొక్కలు నాటిన ఎంపి డికె అరుణ

### డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా నివాళి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్23:** డాక్టర్ శ్యామ ప్రసాద్‌ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగామండల ప రి ధి లో ని క మ్మ ద నం గ్రామంలోచేపట్టిన అమ్మకు వం ద నం కా ర్య క్ర మా ని కి మహబూబ్‌నగర్ ఎంపీడీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఎంపీ డీకే అరుణ పూల మాలలు వేసినివాళు లర్పించారు.

అమ్మకువందనం కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపీ డీకే అరుణ మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో రెండు వేల మొక్కలు నాటడం అభినందనీయమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలింగ్‌బూత్‌లో వంద మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. గ్రామ మహిళలు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటుతున్నామని, నాటిన మొక్కలను విధిగా సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, సీనాయకులు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, మోహన్ సింగ్, విజయ్‌భాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, ప్యాట అశోక్, రంగన్నగౌడ్, లష్కర్ నాయక్, అనిల్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంకనోళ్ల వెంకటేష్ డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్త గ్రామంలోని బూత్ కమిటీ అధ్యక్షుడు మదగారి మహేష్, అంబటి శివ, మల్లెల ఆనంద్‌లతో మొక్కలు నాటారు. ఈసందర్భంగా గ్రామంలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీవర్ధంతి సందర్భంగా ప్రతి బూతులో శ్రద్ధాంజలి ఘటించారు

## ఆరోగ్యం పట్ల శ్రద్ధతీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**వికారాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో వన్ మెడీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో బిపి, బిల్ రూబిన్ టెస్ట్ ద్వారా కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్, కాల్షియం, క్రియాటిన్ తదితర ఉచిత పరీక్షలు నిర్వహించారు. మొబైల్ క్లినిక్‌లో పరీక్షల నిమిత్తం వచ్చిన ఉద్యోగులు, ప్రజల ఆరోగ్య సమస్యల ు తెలుసుకొని పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మ నుషుల జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణం మార్పుల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామన్నారు. నేడు కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు, ఉద్యోగులకు వన్ మెడి హబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య పరీక్షలు చేపట్టి రిపోర్టులకు అ నుగుణంగా తగు సూచనలతో పాటు, వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించినట్లయితే వారికి ఉచితంగా మందుల ు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వైద్య శిబిర ప్రారంభోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఎంహెచ్‌ఓ వెంకటరవణ, వైద్య శిబిరంలో వన్ మెడీ హబ్ ఫౌండర్ సంతోష్, డాక్టర్ శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ రాహుల్ పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రణతిలాలిత్యకు బంగారు పతకం



**ఘట్‌కేసర్, జూన్23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌కు చెందిన ఎర్రోళ్ల ప్రణతిలాలిత్య అథ్లెటిక్స్ పోటీలో బంగారు పతకం సాధించింది. ఉత్తర్‌ప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో ఈనెల 22 నుంచి 24 వరకు జరుగుతున్న 23వ జాతీయ జూనియర్ (అండర్-20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ -2025లో ప్రణతిలాలిత్య పాల్గొన్నారు. మహిళల 100 మీటర్ హర్డ్స్ జూనియర్ విభాగంలో ఆమె 14.42 సెకన్లలో గమ్యాన్ని చేరుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈసందర్భంగా చాంపియన్‌షిప్ అధికారులు ప్రణతిలాలిత్యను అభినందించి బంగారుపతకాన్ని అందజేశారు. హకీంపేట్‌లోని క్రీడాపాఠశాలలో చదివిన ఆమె రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలను సొంతం చేసుకున్నది.

## లబ్ధిదారులకు ఇందిరమ్మఇండ్ల పత్రాల పంపిణీ

**ఘట్‌కేసర్, జూన్23, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన ఇళ్లు లేని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. నారాయణగార్డెన్‌లో ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ బి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి హాజరుకాకపోవడంతో అధికార పార్టీల నేతలు, మాజీ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పత్రాలను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 18 వార్డులతో పాటు విలీన గ్రామాలకు చెందిన మొత్తం 75 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్ చిల్కూరి మచ్చే ందర్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్‌లతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ వార్డుసభ్యులు, కాంగ్రెస్‌పార్టీనాయకుల చేతుల మీదుగా పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి

## సి.నారాయణరెడ్డి ప్రజావాణికి (76) ఫిర్యాదులు

**రంగారెడ్డి అర్బన్, జూన్23, ప్రభాతవార్త:-** ప్రజావాణిలోవచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిసంబంధితఅధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్‌ఓసంగీతతోకలిసి స్వీక రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా అధికారులు ప్రతిసోమవారం నిర్వహించ ే ప్రజావాణి కార్యక్రమంలో శాఖలవారిగా స్వీకరించిన ఫిర్యాద ులపైసత్వర మేస్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలనుపెండింగ్‌లోపెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలనజరుపుతూ, సమస్యలన ుపరిష్కరించాలని అధికారులను ఆదేశి ంచారు. ఈరోజునిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికిమొత్తం(76)ఫిర్యాదులు వచ్చాయని ,వాటినివెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగ ాతగుచర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 31, ఇతర శాఖలకు-45, మొత్తం 76 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ వనమహోత్సవంలో జిల్లాకు నిర్దేశించినలక్ష్యాలను పూర్తి చేయుటకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలునాటేందుకు స్థలాలనుగుర్తించిగుంతలు తీసిసిద్ధంగా ఉంచాలని, అవసరమైన మొక్కలను నర్సరీలలో అందుబాటులో ఉంచాలని, నాటినిప్రతి మొక్కను సంరక్షి ంచాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభ మైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన ్చర్యలుచేపట్టాలనిజిల్లా వైద్యాధి. కారికిసూచించారు. జిల్లాలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందు బాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంట ి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ శాఖాధి కారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధశాఖలజిల్లా అధికారులు ,మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు ,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత ్అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజావాణికి 146 దరఖాస్తులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, ప్రభాతవార్త :** ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారుల ను ఆదేశించారు. సోమవారంకలెక్టర్ కార్యాలయంసమావేశ మందిరంలో వివిధ ప్రాంతాలకు చెందినవారి నుండిప్రజావ ాణిలో146 దరఖాస్తుల ు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, జిల్లా అధికా రులఅందరు సమయపాలనపాటించాలని, జిల్లా కార్యాలయములో, మండల కేంద్రాలలో బయోమెట్రిక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు ను పూర్తిస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించా లనిఅధికారుల ను ఆదేశించారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

ప్రజావాణిలో146 దరఖాస్తులురాగా అందులో హౌసింగ్‌శాఖ, ఇందిరమ్మ ఇండ్లు, పెన్ష న్లు కలెక్టరేట్ సెక్షన్లు, రెవిన్యూ, ఇతరశాఖలకు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్‌తెలిపారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన ్చర్యలుతీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి, ఆర్డీఓ వాసుచంద్ర, వివిధశాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిల్కమర్రిలో రూ.7 కోట్ల భూమి ఆక్రమణ : కేసు నమోదు

**తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన షాద్‌నగర్ పోలీసులు**

**షాద్‌నగర్, జూన్23 ప్రభాతవార్త,:** ఏడు కోట్ల రూపాయల విలువైన సుమారు నాలుగు ఎకరాల భూమిని రైతులకు తెలియకుండానే కొందరు ప్రబుద్ధులు మోసపూరితంగా ఇతరులకు దారాదత్తం చేసిన సంఘటన షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామంలో చోటు చేసుకుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల పుణ్యమా అని ఈ తతంగం వెలుగుచూసింది. రెవెన్యూ అధికారులకు కూడా అర్థం కాని రీతిలో ఓ మీసేవ సెంటర్ నిర్వాహకుడు కొందరు అక్రమార్కులతో కుమ్మక్కై ఈ మొత్తం తతంగాన్ని నడిపించారు. లేని ఏజీపీఏలను సృష్టించి దొంగ డాక్యుమెంట్లను సృష్టించి రిజిస్ట్రేషన్ కోసం అన్ని పద్ధతులు అవలంభించారు. ఇద్దరు రైతులకు సంబంధించిన భూములు కాజేసిన విషయంలో బాధితులు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి వాస్తవాలు వివరించడంతో ఈ కుట్ర బయటపడింది. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. చిల్కమర్రి గ్రామానికి చెందిన మహిళా రైతు కొత్తపల్లి వినోద భర్త శ్రీనివాస్ రెడ్డి చనిపోయాడు. దీంతో కొత్తపల్లి వినోదకు విరాసత్ ద్వారా చిల్కమర్రి గ్రామ శివారులో సర్వే నెం.74/ఆ1/2/1 లో 0-21.5 గుంటలు, సర్వే నెం.68/ఆ/1/2/1లో 1.32 గుంటలు, సర్వే నెం.59/ఇ/2/1 లో 0.15 గుంటలు మొత్తం 2-28.5 గుంటల భూమి 2022లో విరాసత్ ద్వారా సంక్రమించింది. ఇదే భూమికి సంబంధించి కొత్తపల్లి వినోద మామ అయిన సుభాన్ రెడ్డి, అతని మరో కుమారుడు మధుసూదన్ రెడ్డిలు కలిసి ధరణిలో లొసుగులను ఆసరాగా చేసుకొని పట్టణంలోని ఓ మీసేవ సెంటర్ యజమాని, ఆపరేటర్‌తో కుమ్మక్కై జీపీఏ డ్యాక్యుమెంట్‌ను సృష్టించినట్లు పేర్కొన్నారు. కొత్తపల్లి వినోద ఫోన్ ద్వారా ఓటీపీని సంపాదించి ఈ అక్రమాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇటీవల చిల్కమర్రి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్‌కు కొత్తపల్లి వినోద తన భూమికి సంబంధించి వినతిపత్రం ఇవ్వడానికి రాగా ఈ భూమి జీపీఏ ద్వారా ఇతరులకు వెళ్లినట్లు చెప్పడంతో తనకేం తెలియదని చెప్పడంతో బండారం బయటపడింది.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

రెవెన్యూ సదస్సులు ముగిసిన అనంతరం రెవెన్యూ అధికారిని కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దీంతో ఓటీపీ తతంగంతో జరిగిన డ్రామా వెలుగుచూసింది. ఇదే తరహాలో గ్రామానికి చెందిన మరో రైతు కొత్తపల్లి నరసింహ్మారెడ్డికి చెందిన చెందిన సర్వే నెం.56/ఇ/1, 59/ఆ/అ/2, 59 సర్వే నెంబర్లలో గల ఎకరా 29 గంటల భూమికి సంబంధించి కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నరసింహ్మారెడ్డి భార్య నవనీతను రంగంలోకి దించి మీసేవ సెంటర్‌లో మళ్లీ జీపీఏ డాక్యుమెంట్లు సృష్టించారు. నరసింహ్మారెడ్డి ఆయన భార్య నవనీత కొంతకాలంగా మనస్పర్థల కారణంగా వేరుగా ఉంటున్నారు. దీనిని అదునుగా చేసుకొని మధుసూదన్ రెడ్డికి సంబంధించిన సిమ్ నవనీత వద్ద ఉండడంతో దాని ద్వారా ఓటీపీ పొంది మరో డాక్యుమెంటు సృష్టించారు. అక్కడితో ఆగకుండా సదరు భూమిని దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేరిట డాక్యుమెంటు నెం.508/2025 ప్రకారం సేల్ డీల్ చేశారు. ఇలా భూములు పట్టాదారులకు తెలియకుండా కొత్తపల్లి సుభాన్ రెడ్డి, కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి, నవనీత, మీసేవ సెంటర్ యజమాని, ఆపరేటర్ ఈ అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. దీంతో బాధితులు తహసీల్దార్ వద్దకు వెళ్లి తమ ప్రమేయం లేకుండా తమ భూములు ఎలా రిజిస్ట్రేషన్ అవుతాయని తహసీల్దార్ పార్థసారధిని ప్రశ్నించారు.

ఈ దెబ్బతో ఖంగుతిన్న అధికారులు ఎక్కడ పొరపాటు జరిగిందని తర్జన భర్జనలుచేశారు. వచ్చిన డాక్యుమెంట్లను, స్లాట్ బుకింగ్‌లను పరిశీలించి చివరకు మీసేవ ద్వారా ఓటీపీలతో డాక్యుమెంట్లు సృష్టించి స్లాట్ బుక్ చేశారని తెలియడంతో వెంటనే తహసీల్దార్ పార్థసారధి షాద్‌నగర్ పోలీసుస్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న పట్టణ సీఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. దీనికి సంబంధించి ధరణి లొసుగు ద్వారా ఎలా డాక్యుమెంట్ సృష్టించబడ్డాయో వాటిపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఏసీపీకి దీని ప్రతులను పంపినట్లు రెవెన్యూ కార్యాలయ వర్గాలు తెలిపారు.

## ఎరువుల కొరత లేకుండా చూడాలి-కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి అర్బన్, జూన్23, ప్రభాతవార్త:-** జిల్లాలోని రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ అధికారులు డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించాలని జిల్లాకలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరా పైజిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు ఆయా మండలాల్లో పండే పంటలు, వాటి విస్తీర్ణనానికి ఏ మేరకు ఎరువుల అవసరం అవుతాయని ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని కావాల్సిన ఎరువులను ఆయా కంపెనీల డీలర్లతో మాట్లాడి గోదాములలో నిల్వ ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు. మార్కెట్లో మంచి రాబడి వచ్చే ఎరువులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సహకార శాఖ వ్యవసాయశాఖ అధికారులు తమ సొసైటీల ద్వారా సమన్వయంతో ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చేసుకోవాలని సూచించారు. మండలాల వారిగా అధికారులతో ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరైన సమయంలో ఎరువులను తెప్పించాలని గోదాములు సరిపడా లేకుంటే అద్దెకైన కొంతకాలం తీసుకొని నిలువ చేయాలని అన్నారు. విత్తనాల విషయంలో మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని మండల స్థాయి అధికారులు గుర్తించాలని తెలిపారు. రైతు భరోసా పడిన రైతులను మంగళవారం రైతువేదిక వద్దకు తీసుకురావాలని తెలుపుతూ, మంగళవారం నాడు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున రైతు వేదికలకు రైతు భరోసా పడిన రైతులను తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, డిసిఎస్‌ఓ, మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 117ధరఖాస్తులు



**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, జూన్23, ప్రభాతవార** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగిది. దీనిలో జిల్లా వ్యాప్తంగా ప్రజలనుంచి117 ధరఖాస్తులు, ఫిర్యాదులు ,వినతులు (అర్జీలు) అందినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను జాప్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాల న్నారు. జిల్లావ్యాప్తంగాప్రజలువ్యవ, ప్రయాసాల కొర్చుకుని కలెక్టరేట్‌కు ప్రజలు విచ్చే ి ప్రజావాణిలో ఆర్జీలు ఇవ్వటం జరుగుతుందని సమస్యలుఅధికారులు పరిష్కరిస్తారన్న నమ్మకం వారిలో ఉండాలన్నారు. తిరస్కరించే ధరఖాస్తుల గురించి కూడ ఎందుకు తిరస్కరించామన్న విషయం వారికి వివరంగా తెలియ జేయాలన్నారు. తీసుకున్న ధరఖాస్తులపై చర్యలను వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజావాణి ఆర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖలజిల్లాఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేయండి కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జూన్ 23, ప్రభాతవార్త :** మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకు నిర్వహించ ్నన్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల ు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ ్నన్నారు. ఈ నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. వారం రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ వికారాబాద్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాల ు గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాలవల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తు ను కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరుల ు వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లోమాదకద్రవ్యాల నిరోధక కమిటీల ు బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రా నున్నరోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైనచర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశ ాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల ు తెలిపే సందేశాత్మక వీడియో ను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల ు జాగృతం చేయాలన్నారు. ఈ నెల 25 మాదకద్రవ్యాల నియంత్రణ అంశం పై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన గోడ ప్రతుల ు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ,జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, డి ఎస్ పి జానయ్య, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటరవన, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత



## బంజారా సేవా సంఘ్‌ను మరింతగా బలోపేతం చేయాలి

**-నూతన కార్యవర్గానికి అధ్యక్షుడు రాములునాయక్ పిలుపు**



**సైఫాబాద్, జూన్ 23 ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ (ఎఐబిఎస్ఎస్) రాష్ట్ర కార్యవర్గం సోమవారం న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సమావేశమై పలు అంశాలపైన సుదీర్ఘంగా చర్చలు జరిపింది. ముఖ్యంగా రాష్ట్రంలోని బంజారాలకు అన్ని రంగాలలో న్యాయం జరగడానికి రాష్ట్ర కార్యవర్గంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘాన్ని మరింతగా బలోపేతం చేయాలని సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ కోరారు. సేవా సంఘ్‌కు సలహాదారులుగా సి.కిషన్‌సింగ్ రాథోడ్, జె.మోహన్‌నాయక్, పాండురంగానాయక్, నునావత్ బాబునాయక్, పిహెచ్‌నాయక్‌లను నియమించారు. ఉపాధ్యక్షులుగా బి.భూమానాయక్, బి.భారతిబాయి, జె.భీముడునాయక్, ఎన్.పాండునాయక్, ఎన్.శ్రీహరినాయక్, ఎన్.కిషన్‌నాయక్, ఆర్.శేఖర్ నాయక్, జి.లక్ష్మణ్‌నాయక్‌లను నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్‌నాయక్, బి.హరిచ oద్రనాయక్, అజ్మీరా రాజునాయక్, మాజీ ఎంపి బి.సంఘు లాల్, జె.రాజేష్‌బాబునాయక్, ఎల్.రాందాస్‌నాయక్, జమునా రాథోడ్, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రాథోడ్ రాంచందర్‌నాయక్, కోశాధికారిగా భానోత్ రాందాస్‌నాయక్‌ను, మరో 8 మందిని సంయుక్త కార్యదర్శులుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు 8 మందిని రాములునాయక్ నియమించారు.

## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

**సైఫాబాద్, జూన్ 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రతినిధి బృందం ఎం.డి.సోహైల్, డాక్టర్ లక్ష్యనాయుడు, సలావుద్దీన్ తదితరుల సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ విద్య హక్కు చట్టంను తక్షణమే అమలు చేయాలని, ఇందుకు ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 సీట్లు నిరుపేద విద్యార్థులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలవైపు మొగ్గు చూపుతున్నారని, యాజమాన్యాలు అధిక ఫీజులతోపాటు, డోనేషన్లు, వార్షిక ఫీజులు, స్కూల్ డ్రస్, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, అధిక ఫీజులను నియంత్రించాలని, విద్య హక్కు చట్టం అన్ని ప్రైవేటు పాఠశాలలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబునాయుడిపై విమర్శలు


**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై బీఆర్ఎస్ నేతలు కవిత, హరీష్‌రావులు చేస్తున్న విమర్శలు కేవలం రాజకీయ లబ్ధికోసమేనని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. సోమవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ పుంజుకుంటుందని ప్రజలు భావిస్తున్న తరుణంలో తమ రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిపోతోందనే భయంతో చంద్రబాబు నాయుడిపై కవిత, హరీష్‌రావులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల మునిగిపోయే ఆరు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలనే వంకతో తెలంగాణ వాదాన్ని అడ్డు పెట్టుకుని ప్రజల్లో తమ ఉనికిని, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునే ప్రయత్నంలో వారు చంద్రబాబుపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనం దోచుకుని, కోట్లాది రూపాయలు సంపాదించుకున్న కవిత, హరీష్‌రావులు చంద్రబాబునాయుడిపై అవాకులు, చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సమావేశంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## బోనాల పండుగలోగా పనులన్నీ పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



సమావేశంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ముషీరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** బోనాల పండుగ లోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రారంభించి, కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ఆయన అధికారులతో చర్చించారు. బోనాలు పండుగకు ముందే అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేసి, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితంగా, సజావుగా పండుగను జరుపుకునే విధంగా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు డిఈఈ ప్రశాంతి, ప్రవీణ్‌కుమార్ ఏఈ మనీషా, సబిత పాల్గొన్నారు.

## తెలంగాణ లైబ్రరీ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ లైబ్రరీ పెన్షనర్ల సంఘం ప్రతినిధులు కొక్కుల దేవేందర్, సోమశివయ్య తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వము ప్రభుత్వ పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన బిల్లును వెనక్కు తీసుకోవాలని తెలంగాణ లైబ్రరీ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ సంఘ అధ్యక్షులు కే లక్ష్మయ్య పిలుపుమేరకు లైబ్రరీ పెన్షనర్ల సంతకాల సేకరణ జాబితాను జిల్లా కలెక్టర్ కు అందించారు. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ డి సుధాకర్, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ సంఘం సెక్రటరీ జనరల్ తులసి సత్యనారాయణ, పెన్షనర్స్ సంఘ నాయకులు సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ లైబ్రరీ పెన్షనర్ల సంఘం కార్యదర్శి సోమశివయ్య, కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య, జాయింట్ సెక్రెటరీ ఆడం షఫీ పాల్గొన్నారు.



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ శ్రేణులు



డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్‌లో డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి శ్రేణులు



బీజేపీ సీతాఫల్‌మండి డివిజన్ మాజీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సీతారాంనగర్ రామాలయం మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్‌లో అధ్యక్షుడు సాయిప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్ గౌడ్ తదితరులు



శ్యామ్ ముఖర్జీ బలిదీవస్‌లో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్‌బిస్వా



అడిక్‌మెట్ డివిజన్లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు



మైలర్ దేవ్ పల్లి డివిజన్ 2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో గగనపహాడ్‌లో మొక్కలు నాటుతున్న ఎస్‌సి మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి రాజు, శీలం తిరుపతి రెడ్డి, వల్లరి శ్రీనివాస్, బాబుజీ, నరేష్, దిలీప్ కుమార్ తదితరులు

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

## జలమండలిలో ఉద్యోగసంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించండి

**-ఎండీ అశోక్‌రెడ్డికి ఐ.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి విజ్ఞప్తి**

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సేవరజ్ బోర్డులో చట్టం ప్రకారం ఉద్యోగసంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్ఎండబ్ల్యూడబ్ల్యూ ఎస్.బి కాంగారు యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డిను కలసి ఉద్యోగసంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు డిమాండ్లపై వినతి పత్రం అందజేశారు. చట్ట ప్రకారం అర్హులైన యూనియన్లతో చర్చలు జరపాలని, ప్రతి ఉద్యోగికి కొత్త గుర్తింపు కార్డులు జారీ చేయడంతోపాటు, ఓటర్ లిస్టులను సవరించాలన్నారు. జలమండలిలో క్రిందిస్థాయి ఉద్యోగుల ప్రమోషన్లు, సర్కిల్ 1, మరియు బోర్డు లెవెల్లో ఆర్డర్స్ ఇచ్చే ప్రక్రియలో ఉన్నందున, ప్రమోషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని, జాయింట్ కమీషనర్ అఫ్ లేబర్, రిటర్నింగ్ ఆఫీసర్ ఇచ్చినటువంటి ఎలక్షన్ నోటీసులో డేట్ అఫ్ రెకొనింగ్ 01-10-2024 అని పేర్కొని దాదాపు 8 నెలలు అయిందన్నారు. ఈ 8 నెలల్లో దాదాపు 500 మంది ఉద్యోగులు రిటైర్మెంట్ కాగా చాలా మంది ఉద్యోగులు చనిపోయినారని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే ముందే సవరించిన ఉద్యోగుల కొత్త ఓటర్ లిస్టు విడుదల చేయాలనీ,



ఎండీఅశోక్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రాజిరెడ్డి, రామరాజు, భూమయ్య, శ్రీనివాస్ తదితరులు

ఎలక్షన్ నోటీసులో పేర్కొన్నట్లుగా ఎలక్షన్ మీటింగుకి రెండు గ్రూపులను పిలవడంవల్ల గందరగోలానికి దారితీసి మీటింగ్ జరగకుండా, ఎజెండా చర్చకు రాకపోవడం లేబర్ డిపార్ట్మెంట్ కారణం అని, ఇది ఐ.డి యాక్ట్‌కి / లేబర్ రూల్స్ కి విరుద్ధమని తెలిపారు. ఎలక్షన్ మీటింగ్ కంటే ముందే, ఎంప్లాయిస్ యూనియన్ సమస్య పరిష్కరించి మీటింగ్ నిర్వహించాలని లేదా బోర్డు లెవెల్ లో బహిష్కరించి, చట్టబద్ధంగా ఉద్యోగసంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ జలమండలి ఎన్నికల సమస్యలను కార్మిక శాఖ కమీషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు మొగుళ్ళ రాజి రెడ్డి మీడియా కు తెలిపారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు

## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి : బైరి వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** చేవెళ్ళ దళిత డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెంటనే నిధులు విడుదలచేయాలని ఎస్సీ 57 ఎంబి ఎస్సీ కులాల హక్కుల పోరాటసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళితుల్లో అత్యంత వెనుకబడ్డ 57 ఎంబిఎస్సీ కులాల కార్పొరేషన్ ఈనాటికీ కూడా ఏర్పాటుచేయకపోవడం బాధాకరమన్నారు. మాల, మాదిగ కులాలతో కలుపకుండా వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం గ్రూప్ 1,2,3 లవారిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే గ్రూప్ 1లో ఉన్న15 కులాలకు 1 శాతం సరిపోకపోగా, గ్రూప్ 2లో ఉన్న 17 కులాలు, గ్రూప్ 3లోఉన్న 25 కులాలు మాల, మాదిగ కులాలతో కలిసి ఉన్నఈ కులాలు వారితో పోటీపడలేక తీవ్రంగా నష్టపోయి అణిచివేతకు గురవుతాయన్నారు. గత పదిహేను సంవత్సరాలుగా ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ కోసం తాము పోరాడుతున్నామన్నారు. అనేక సంవత్సరాలుగా కుల ధృవీకరణ పత్రాలను సకాలంలో పొందలేక ఎంబి ఎస్సీ కులాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీసీలలో ఉన్న నూట ఆరవై కులాలకు, ఎస్సీలలో




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బైరి వెంకటేశం ఇతర ఉపకులాల నేతలు

మాల మాదిగ కులాలకు తహశీల్దార్ కులపత్రాలను ఇస్తూ దళితుల్లో అత్యంత వెనుకబడిన 57 కులాలకు ఆర్డీవో పరిదిలో ఉంచడం వల్ల సకాలంలో పత్రాలు పొందక విద్యకు, ప్రభుత్వ పథకాలకు మా కులాలు దూరమోతున్నాయని కావున ఆర్డీవో పరిదిలో ఉన్న నిబందనలే తహశీల్దార్ పరిదిలో ఉంచి మాల మాదిగలతో పాటు మొత్తం దళితులలో అర్హులకే కులధృవీకరణ పత్రాలను పదిరోజుల వ్యవదిలో జారీచేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఉపదే సనధన్ మాంగ్ గారోడి, శోభా తుల్జపురే మహార్, రాయిల లక్ష్మి నరయ్య చిందు, కర్నె రామారావు డక్కలి, బైండ్ల యాదగిరి, శాఖమూరి యాదగిరి, పంబాల ఎల్లేష్ , కురువ బాలరాజు, తల్వారే పరమేష్ మాంగ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాత్మకం బియాండ్ ది బ్రష్ చిత్ర కళాప్రదర్శన : మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, జూన్ 23 ప్రభాతవార్త :** చిత్రకళ అనేది కళాకారుడి ప్రతిభకు అద్దంపట్టే దర్పణమని, విషయంపట్ల పరిజ్ఞానపట్టుకు నిదర్శనమన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ కళాత్మకం బియాండ్ ది బ్రష్ చిత్రకళా ప్రదర్శనని అభివర్ణిస్తూ సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యే రీతిలో కళాకారుడు అందించిన చిత్రరూప ప్రతిరూపమిదని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో బియాండ్ ది బ్రష్ పేరున నేటి 3రోజుల పాటు రవీంద్రభారతిలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రాంగణంలో ఉదయం 11నుండి రాత్రి 7గంటల వరకు కొనసాగే చిత్రకళప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పికాసో సంస్థ వ్యవస్థాపక సంచాలకుడు బైరు రమేష్, విశిష్ట అతిథులు బి.ఎస్.రాములు, కె.రజనీప్రియ, శ్రీదేవి, ఎం.వి.రమణారెడ్డి, అయినపూడి శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్



ప్రదర్శన వివరాల సంచికను ఆవిష్కరిస్తున్న మామిడిహరికృష్ణ, భైరిరమేష్, రాములు, రమణరెడ్డి, రజనీప్రియ, దైవజ్ఞశర్మ తదితర చిత్రకళాకారులు

మహేష్, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించి, ప్రదర్శనకు సంబంధించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించి ప్రసంగించారు. చిత్రలేఖనం అద్భుతమైన కళ అన్నారు. ఈ సందర్భంగా బైరు రమేష్ మాట్లాడుతూ తమ ఎంతోమంది ఔత్సాహిక విద్యార్థులకు చిత్రకళలో సంపూర్ణ శిక్షణ ఇవ్వడం జరుగుతూనే ఉందని, ఇప్పటికే అనేక చిత్రకళా ప్రదర్శనలు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## సప్తపదులతో పెళ్ళిల్లోవేసే ఏడడుగులు గుర్తుకొస్తున్నాయి : పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్

**రవీంద్రభారతి, జూన్ 23 ప్రభాతవార్త :** సప్తపదులు అనగానే తనకు పెళ్ళిల్లో వేసే ఏడడుగులు గుర్తుకొస్తున్నాయన్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్ ఏడడుగులు వేస్తే వారిద్దరు ఆత్మీయులవ్వడమేకాదు మనవెవ్వరం కూడా నడిచిపోతూ ఏడడుగులు ఒకేసారి కలుస్తే పక్కనున్న వారితో మిత్రులమైపోతామన్నారు. అలాంటి మైత్రిని చెప్పడానికే సప్తపదులను తీసుకున్నారని తెలిపారు. సప్తపదులు చెబుతుంటటే 7పదాలతో మాత్రమే కవిత్వమైస్తుందనికాదని వారి ఉద్దేశం... ఒక సామూహికంగా ఉన్నటువంటి సౌజన్యాన్ని, ఆత్మీయతని జనం పంచుకునేటట్టు ఉండాలని అభిప్రాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, ఎం.వి.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సాహితీవేత్త, సప్తపదుల ప్రక్రియ రూపశిల్పి సుధామ సభాధ్యక్షతన మట్టిగుంట వెంకటరమణ నిర్వహ



సప్తపద పద్మాలు కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్, సుధామ, విహారి, పద్మ, వెంకటకరమణ తదితర అతిథులు

ణలో ఈరోజు రాత్రి జరిగిన పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ డా. కొలకలూరి ఇనాక్ కవితా సంపుటి రచయిత్రి యాచవరపు పద్మ, విశిష్ట అతిథులుసుప్రసిద్ధ సాహితీవేత్త విహారి, జి.వి.నరసింహ మూర్తి, ఆర్.వెంకటరెడ్డి తదితరులతో కలిసి యాచవరపు పద్మ రచించిన సప్తపద పద్మాలు సప్తపదుల కవితా సంపు టిని ఆవిష్కరించి రచయిత్రిని ఘనంగా సత్కరించి శుభాభినందనలు అందజేశారు. అనంతరం అతిథులు ప్రసంగించారు.

## కూకట్‌పల్లిలో రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి..

**చికిత్స పొందుతున్న బాలుడు..**

**మూసాపేట్, జూన్ 23, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐపి కె.నర్సింహ వివరాలు వెల్లడించారు. తుల్జాపూర్ నుండి హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా టిఎస్11 ఈజెడ్1300 కారులో కూకట్‌పల్లి ఎదురుగా ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్, పిల్లర్ నంబర్ 761 వద్దకు చేరుకోగా, అక్కడ వారు ప్రయాణిస్తున్న కారు చెడిపోయింది. కారు చెడిపోవడంతో వారు కారును ఆపి కారులోంచి దిగారు. అదే సమయంలో మియాపూర్ నుండి వస్తున్న బోలోరో ఎంహెచ్15 జెడబ్ల్యూ2607 గూడ్స్ వాహనం కృతిక (30), ఆమె కుమారుడు మాధవ్ (3) ఆమె మామ (73)లను ఢీ కొట్టింది. హుటాహుటీన వారిని కెపిహెచ్‌బిలోని శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్‌కు తరలించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షించి కృతిక మృతి చెందినట్లు తెలిపారు. బాలుడిని మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### టోలిచౌకి ఎస్సై విజయకుమార్‌పై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, జూన్23, ప్రభాతవార్త:** డ్రగ్స్ కేసులో బెయిల్ వచ్చేందుకు నిందితుడి నుంచి అక్రమంగా డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలతో టోలిచౌకీ పోలీస్‌స్టేషన్ ఎస్సై విజయ కుమార్‌పై సోమవారం సస్పెన్షన్ వేటు పడింది. అయితే గతంలో అతను ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అవినీతికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ కేసు నిందితుడితో రూ.2.5లక్షలు తీసుకున్నట్లు విమర్శలు వెలువెత్తడంతో ఆయనను బాధ్యతల నుంచి తప్పించారు. ఆయన ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

## తెలుగు భాషా మాండలిక పరిశోధకుడు తిరుమల రామచంద్ర



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్త, కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:** తెలుగు భాష లో మాండలిక పద ప్రయోగాలలో గుణ దోషాలు పై సాధికార వ్యాసాలు రాసిన తిరుమల రామచంద్ర మాండలిక భాషా పరిశోధకుడు అని తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్త అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా తిరుమల రామచంద్ర యాదిలో కార్యక్రమం గాన సభ నిర్వహణ లో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. కొల్లేటి దామోదర్ గుప్త మాట్లాడుతూ రామచంద్ర ఆంధ్ర పత్రిక లో ఎన్నో ప్రయోజనాత్మక వ్యాసాలు రాశారని వివరించారు. సీనియర్ పాత్రికేయులు జయసూర్య మాట్లాడుతూ భాషా శాస్త్ర పరిశోధనలో అగ్రగణ్యులు రామచంద్ర అని వారి రచనలు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాపోషకులు వడ్లకొండ వెంకట రావు, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలి :ఎమ్మెల్యే కెపి



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

**నిజాంపేట్, జూన్ 23, ప్రభాతవార్త:** 125 గాజుల రామారం డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన విద్యుత్ అధికారులను రోడ్డుపక్కకు స్తంభాలను మార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని చేయాలి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



ప్రసంగిస్తున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**చిక్కడపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:** ఆధునిక కాలంలో గృహ కార్మికుల ఉ వెట్టి చాకిరికి, శ్రమ దోపిడికి గురవుతున్నందున వారి సంక్షేమానికి సమగ్ర చట్టం చేసే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో గృహ కార్మికుల ముసాయిదా చట్టం 2025 పై వర్క్ షాపు నిర్వహించారు. ఈ సదస్సు బక్కి వెంకటయ్య మాట్లాడుతూ తరతరాలుగా ఎస్సీ ఎస్టీ బిసి లు ఆకలి అవమానాలు మన మూలాలలో వున్నాయని, ఆధునిక కాలంలో గృహ కార్మికుల రూపంలో లో ఎస్సీ ఎస్టీ బిసి మహిళలు అవమానలకు ఆకలికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాయిదా చట్టాన్ని చర్చించి మరింత సమగ్రంగా మార్చి చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ సదస్సు లో గృహ కార్మి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల, ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు అనురాధ, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.ప్రసాద్, పియంసి రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాం ప్రసాద్, హైకోర్టు న్యాయ వాదులు సాధిక్, రమేష్ , ఎద్దు దివాకర్, డి ఎల్ ఫ్ నాయకులు తలారి సత్యం, వివిధ సంఘాల నాయకులు గుర్రం పల్లి ప్రసాద్, ఉమ, దుబాషి సంజీవ్, శారద, హన్మకొండ దయాసాగర్ పాల్గొన్నారు.


## కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : వివేక్ వెంకటస్వామి



రాష్ట్ర కార్మిక, భుగర్భగనుల శాఖమంత్రి జి.వివేక్ వెంకటస్వామిలను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 23 ప్రభాతవార్త:** కార్మికుల పక్షపాతిగా తన తండ్రి చూపిన బాటలో నడుస్తూ ఆ రంగానికి చెందిన వారి కుటుంబాల్లో వెలుగులు నింపడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక, భుగర్భగనుల శాఖమంత్రి జి.వివేక్ వెంకటస్వామి అభిప్రాయపడ్డారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళాశాలను మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం విద్యాసంస్థల నిర్వాహకులు ఘనంగా సత్కరించి అభినందించారు. ముందుకుగా తండ్రి వెంకటస్వామి విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నతవిద్యామండలి పూర్వ చైర్మన్, విద్యాసంస్థల సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, కరస్పాండెంట్ సరోజా వివేక్, డైరెక్టర్ విష్ణుప్రియ, విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పులతో విద్యార్థుల కోలాట, ఆటలతో డీజే పాటలతో పండుగవాతావరణంలో స్వాగతం పలికారు. దళిత ఉద్యమ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిన వెంకటస్వామి బాటలో నడుస్తూ ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. మంత్రితో కాలేజ్ కరస్పాండెంట్ సరోజ వివేకానంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఇండ్ల థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్‌కు కృషి




బోరబండ సైట్ 3లో ఎన్‌ఆర్‌ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలకమండలి సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు షేక్ యూసుఫుద్దీన్.

**యూసుఫ్‌గూడ, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రజలతో మమేకమై అభివృద్ధికి పాటు పడిన ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ లేని లోటు తీరదని ఎన్‌ఆర్‌ఆర్‌పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలక మండలి ప్రతినిధులు పేర్కొన్నారు. సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని బోరబండ ప్రొఫెసర్ జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ యూసుఫుద్దీన్ మాట్లాడుతూ సొసైటీలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ అంశం ఎమ్మెల్యే మాగంటి చొరవతో కార్యరూపం దాల్చిందన్నారు. సుమారు 2400 మంది సభ్యులున్న ఎన్ఆర్ఆర్‌పురం హౌసింగ్ సొసైటీలో కొంత మందికి ఇండ్ల స్థలాలు కేటాయించాల్సి ఉందన్నారు. ఇందుకోసం కావాల్సిన ఎకరం స్థలాన్ని సమకూర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, సభ్యుల సహకారం అవసరమని వివరించారు. అంతకు ముందు హాజరైన సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి మాగంటికి శ్రద్ధాంజలి ఘటించారు. సమావేశానికి సహకార శాఖ అధికారి బి.వినోద్ పారిశీలకులుగా విచ్చేశారు. సొసైటీ కార్యదర్శి ఇమామ్ ఘోరీ, ఉపాధ్యక్షులు ఈలయ్య, కోశాధికారి సత్యనారాయణ, మేనేజింగ్ కమిటి సూపర్ వైజరీ కౌన్సిల్ ప్రతినిధులు అక్తర్ సుల్తానా , అమృత, రామ్మోహన్‌రావు, అహ్మద్ అలీ, సత్తాజీ, సాయినాథ్‌రావు, ఏంఏ రహ్మాన్, దేవరాజ్, కలీముద్దీన్, వేణుగోపాల్ సింగ్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ పెంచాలని విద్యార్థుల ఆందోళన



**అత్తాపూర్ జూన్ 23 ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని ముట్టడించారు.దాదాపు రెండు దశాబ్దాలుగా స్కాలర్‌షిప్ పెంచకుండా విద్యార్థుల మీద అదనపు భారాన్ని వేస్తూ , పెంచుతామని కాలయాపన చేస్తున్నరని విద్యార్థులు మండిపడ్డారు.స్కాలర్‌షిప్ పెంచకుండా, ఫీజులు మాత్రం సంవత్సరానికి 10 శాతం పెంచుతూ విద్యార్థులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని విద్యార్థులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలని విద్యార్థులకు ఆదేశాలు జారీ చేస్తూ మరియు ఆదేశాలకు అనుగుణంగా, దానికి అవసరమైన ఆర్థిక అవసరాలను మాత్రం తీర్చడం లేదని విద్యార్థులు రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. రోజురోజుకీ పెరుగుతున్న జీవన ప్రామాణికల దృష్ట్యా విద్యార్థుల స్కాలర్‌షిప్ ను కూడా పెంచాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా నాణ్యమైన నాణ్యమైన పరిశోధనలకు విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం కలగకుండా వర్సిటీ విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిలో భాగంగా గత పది రోజుల నుంచి పీహెచ్డీ విద్యార్థులు వారి యొక్క రెండవ సెమిస్టర్ రిజిస్ట్రేషన్ ను నిలిపివేయడం జరిగింది. స్కాలర్‌షిప్ పెంచకుండా రిజిస్ట్రేషన్ చేసుకోబోమని విద్యార్థులు స్పష్టంగా తెలియజేశారు. ఈ విషయాల దృష్ట్యా వర్సిటీ అధికారులు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీజీ మరియు పీహెచ్డీ విద్యార్థులందరూ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## వృత్తి విద్యా కోర్సుల్లో ప్రతిభకనబరిస్తే మంచి ఫలితాలు : క్రిష్ణ ఆదిత్య

**కంటోన్మెంట్, జూన్ 23 ప్రభాతవార్త:** వృత్తి విద్యా నైపుణ్యం పెంపొందించేందుకు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, విద్యార్థులు కష్టపడి చదివి స్కిల్‌డెవలప్‌మెంట్‌లో ప్రతిభకనబర్చాలని ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ క్రిష్ణ ఆదిత్య పిలుపునిచ్చారు. సోమవారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన అప్రెంటిషిప్ జాబ్ మేళా 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు పూర్తైన వారువాత ఒక సంవత్సరం తరువాత అప్రెంటిషిప్ పూర్తి చేసుకొని మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ జాబ్ మేళాకు 81 కంపెనీలు పాల్గొనగా 3 వేల మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జాయింట్‌డైరెక్టర్ వెంక్య నాయక్ ఒడ్డెన్న, స్వప్నరాణి, సతీష్ రెడ్డి, కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. చారుమతి దేవి, కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్, జాబ్‌మేళా కో ఆర్డినేటర్ సురేందర్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి -ఎంపి అనిల్ కుమార్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 23 ప్రభాతవార్త:**
ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని, అటువంటి వారికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని రాజ్య సభ సభ్యుడు ఎం. అనీల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మారేడ్‌పల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న నిర్వహించిన నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు రాష్ట్రం ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్స్ స్కూల్స్ నెలకోల్పిందన్నారు. పేద విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్ యాదవ్, ఎస్.వెంకటేశ్, బొట్టు రాజు, సంకి రవిందర్ బాబు, డి. బాబురావ్, బల్వంత్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**అత్తాపూర్ జూన్ 23 ప్రభాతవార్త :**
నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమావత్ సక్రు నాయక్ డిమాండ్ పేర్కొన్నారు.సోమవారం సిపిఐ ఏ.ఆర్. దేవరాజ్ భవన్ రాజేంద్ర నగర్ ఆఫీసులో పలువురు మాట్లాడుతూ.... కార్మిక హక్కులు కాపాడుకుందాం జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలని తెలిపారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రద్దు చేసిన పాత ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి షఫీ పాల్గొన్నారు

## శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**అత్తాపూర్ జూన్ 23 ప్రభాతవార్త :**
జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా సోమవారం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి ,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్లు మాట్లాడుతూ ...కాశ్మీర్ భరత్ లో భాగం అయింది అంటే అది శ్యాంప్రసాద్ త్యాగం అని అన్నారు.ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కొమురయ్య స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్ జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్ నల్లింగ్ రమేష్ జయనంద్ రెడ్డి ఆర్ జగన్ పి వెంకట్ రెడ్డి జి రాజు సతీష్ లకన్ రాము భరత్ విజయ్ స్వామి శ్రీధర్ రెడ్డి ప్రవీణ్ జితేందర్ సింగ్ యాదగిరి రెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి సరిత నరేష్ అనురాధ శివరాజ్ రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిరుప్యాపారుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



7వ వార్డులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జూన్ 23 ప్రభాతవార్త:** చిరు వ్యాపారుల పట్ల ట్రాఫిక్ పోలీసులు మానవత్వంతో వ్యవహరించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం ఆయన 7వ వార్డు లాల్‌బజార్‌లో పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకుంటే ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. అదే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు కంటోన్మెంట్ బోర్డు సిఈఓ విపరీతంగా పెంచారని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు నాగినేని సరిత, మురళీ ముదిరాజ్ పాల్గొన్నారు.

**ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్**
ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 4వ వార్డు లక్ష్మి నగర్‌లోని శ్రీ హన్‌మాన్ దేవాలయం నూతన పాలక మండలి సోమవారం తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ డి.సాంబశివ, శర్మకర్తలు, కరణం సంధ్యారాణి,ఎన్.శివానంద్, కార్తీక్, దుద్దు రామక్రిష్ణ, వి.భద్రినాథ్ పాలొగన్నారు.

## లక్ష్మీవిహార్ ఫేజ్2లో పర్యటించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**పరిగి జూన్ 23 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలో శనివారం రాత్రి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడానికి యత్నించారు.. దుండగుల దాడిలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం అవడంతో , దాడికి ప్రయత్నించిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండలం ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘాలు, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు..పలువురు నేతలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని , నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని ఆందోళన చేపట్టారు. నిరసనలో నేతలు పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, అడ్వకేట్ రాములు, మాజీ ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు అశోక్, కుమార్, పరిగి నియోజకవర్గ యువజన సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, పలు ప్రజా సంఘాల నాయకులు,యువకులు పాల్గొన్నారు..



దుండగులను త్వరగా గుర్తించాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల మండలం పుట్ట పహాడ్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులను వెంటనే గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తో ఫోన్లో మాట్లాడారు.సిసి కెమెరాలు, సమీప గ్రామాల ప్రజలను విచారించి తక్షణమే దుండగులను పట్టుకోవాలని ఆదేశించారు.మహానుభావుల విగ్రహాల పట్ల ఇలాంటి చర్యలు చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలు సహించబోమని, మహానుభావుల విగ్రహాలు ఉన్నచోట అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

**విచారణ వేగవంతం : ఎస్సై రమేష్ కుమార్**
శనివారం రాత్రి పుట్టపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి యత్నించిన దుండగులను త్వరలో పట్టుకుంటామని, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేశామని, అనుమానితులను కూడా విచారిస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు.

### అడ్డగుట్టలో బిఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి : రామేశ్వర్ గౌడ్

**అడ్డగుట్ట,జూన్ 23 ప్రభాతవార్త:** అడ్డగుట్టలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత విబేదాలు పక్కన బెట్టి సైనికుల్లా పనిచేయాలని బిఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ తెలిపారు. సోమవారం బి ఆర్ఎస్ నేత నక్క మధు ఆధ్వర్యంలో సోమవారం తుకారాంగేట్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై చర్చించారు.వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో గ్రేటర్‌లోని అన్ని స్థానాలు కైవసం చేసుకునేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్,పొన్నాల రాజు, వడ్డెర ఎల్లయ్య, మోహన్, దేవయ్య, మల్లేశ్, శివశంకర్, వడ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

### అడ్డగుట్టలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : సౌందర్య

**అడ్డగుట్ట, జూన్ 23 ప్రభాతవార్త:** అడ్డగుట్ట తుకారాంగేట్ పహాడి హన్‌మాన్ దేవాలయం సాయి నగర్ పరిసర ప్రాంతాల్లో రోడ్ల మరమ్మత్తు చేపట్టాలని కోరుతూ అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ నెల 2వ తేదీన అడ్డగుట్టలో పర్యటించినప్పుడు ఆయన దృష్టికి తెగా మరమ్మత్తులు జరగకపోవడంతో .జెడ్సీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివలింగ చారి, జి.హంసరాజ్, శివాజీ, గంబీరామ్‌పేట్ సాయన్న, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### బలిదాన్ దివస్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్



శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు

**బేగంబజార్,జూన్ 23ప్రభాతవార్త:** జాంబాగ్ డివిజన్ పరిధిలో ఎంజె మార్కెట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్‌దివస్ పురస్కరించుకుని శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పూల మాలవేసి నివాళ్లు అర్పించారు.ఈకార్యక్రమంలో బిజెపినాయకులు బంగారు సుధీర్‌కుమార్,అమర్‌సింగ్,రఘునాత్, మహేందర్, వెంకట్ రెడ్డి, సతీష్,కిరణ్,నవీన్ పాల్గొన్నారు.

### పేద ప్రజలకు ఆపన్న హస్తం సిఎం సహాయ నిధి



లబ్ధిదారులకు ఆర్థిక సహాయనిధిని అందజేస్తున్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 23, ప్రభాతవార్త**
నిరుపేద ప్రజలకు ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు.కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన నసీం ఫర్ దోస్, 60,000 వేల రూపాయల చెక్కు, మూసాపేట్ కి చెందిన ఉమా మహేష్కి50,000 వేల రూపాయల చెక్కు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ కి 60,000వేల రూపాయల చెక్కు, ఫతేనగర్ డివిజన్లోని ఇంద్రాణి కి 60,000 వేల రూపాయల చెక్కు,బాలానగర్ డివిజన్లోని పర్వీన్ జహాన్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి. ఇట్టి చెక్కులను మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బండి రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం ,హమీద్ ,రాజ్ పటేల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సైబరాబాద్‌లో భారీగా ఎస్సైల బదలీ

**హైదరాబాద్, జూన్23, ప్రభాతవార్త:**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఎస్సైల బదలీలు జరిగాయి. ఈ మేరకు సోమవారం పోలీస్ కమిషనర్ అవినాష్‌మహంతీ ఒక ప్రక టనలో వెల్లడించారు. లా అండ్‌ఆర్డర్,ట్రాఫిక్ విభాగాల్లో పోస్టింగ్‌లు కల్పించారు. 46 మంది సబ్‌ఇన్స్పెక్టర్లను మార్పులు చేపట్టినట్లు వివరించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



పనులను ప్రారంభిస్తున్న కోలన్ వీరేందర్ రెడ్డి

**నిజాంపేట్, జూన్ 23, ప్రభాతవార్త**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ సాయి హనురాగ్ కాలనీ రోడ్డు నంబర్4 తన్వి హిల్స్ నుండి రోడ్డు నంబర్ 1 కావ్య అవెన్యూ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కొరకు దాదాపు 23 లక్షల ఫండ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి శాంక్షన్ చేపించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి సోమవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపాల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కోలన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 18వ డివిజన్ అధ్యక్షులు రాజేందర్ యూత్ ప్రెసిడెంట్ జీతూ, నందనవనం మురళీ, తన్వి హిల్స్ వంశీ, కావ్య అవెన్యూ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, సేవ సమితి ప్రెసిడెంట్ షెబిర్, రామకృష్ణ, శ్రీనివాస్, సాయిహనురాగ్ కాలనీ శ్రీనివాస రెడ్డి, కాలనీ మెంబర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం



మొక్కలు నాటుతున్న దృశ్యం

**నిజాంపేట్, జూన్ 23, ప్రభాతవార్త**
100 రోజుల కార్యక్రమంలో భాగంగా జూన్ 2నుండి సెప్టెంబర్ 9తేది వరకు ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పలు సామూహిక పర్యావరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ తెలిపారు. సోమవారం వృక్షారోపణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం. ఇల్లు వద్ద కంపోస్టింగ్ పై అవగాహన కార్యక్రమాలు, తడి పొడి వ్యర్థాలను వేరు వేరుగా చేసే విధానంపై డోర్ టూ డోర్ అవగాహన కార్యక్రమం చేపట్టడం, వరదలు, నీటి నిల్వ నివారణ, పారిశుధ్య మెరుగుదలపై పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సమూహాల సభ్యులు, నిజాంపేట్ పౌరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ కార్పొరేషన్‌లో ప్రజావాణి ఇలాగేనా నిర్వహించేది..? ఆకుల సతీష్



సోమవారం నిర్వహించిన ప్రజావాణి

**నిజాంపేట్, జూన్ 23, ప్రభాతవార్త**
నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా నిర్వహిస్తున్నారని, ప్రజావాణి ఇలాగేనా నిర్వహించేది అంటూ ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి అంటే మున్సిపల్ కమిషనర్, వివిధ విభాగాల అధికారులు సమక్షంలో ప్రజల ఫిర్యాదులు తీసుకొని పరిష్కరించే విధంగా నిర్వహించాలి కానీ ఒక వార్డ్ ఆఫీసర్‌తో ఆరు బయట చైర్లు వేసి వచ్చిన ఫిర్యాదులు తీసుకొని స్టాంపేసి ఇవ్వడం ఇది ప్రజావాణి అంటారా నిజాంపేట్ కమిషనర్ సమాధానం చెప్పాలి అని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అన్ని విభాగాల అధికారులతో కార్పొరేషన్ హాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజా సమస్యల ఫిర్యాదుల్ని తక్షణమే ప్రజావాణిలో పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు.

## అభివృద్ధికి దోహదం... ప్రగతి రథ చక్రం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జీడిమెట్ల, జూన్ 23, ప్రభాతవార్త**
125 గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి బాలా నగర్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అభివృద్ధికి దోహదం, ప్రగతిరథ చక్రమని, పేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 7:00 గంటలకు, 8:30 గంటలకు తిరిగి సాయంత్రం 4:00 గంటలకు, 5:00 గంటలకు బయల్దేరి వెళ్ళే ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వాసులు, సమీప కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాధుల వేణు, సలహాదారులు సాజిద్, ఖాసీం, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయిబాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నాయకురాలు మామి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడిన నవ వధువు

**హైదరాబాద్ జూన్ 23, ప్రభాతవార్త :**
చూడ్డానికి ఎంత అమాయకంగా ఉన్నాడో.. పెళ్లి అయ్యాక అందర్నీ వదిలేసి మెట్టినింటికి వచ్చిన ఆమెను.. కొత్త జీవితం మొదలై రెండు నెలలే అయింది. ఇంతలోనే భర్త వేధింపులు మొదలయ్యాయి.అటు భర్త వేధింపులు తట్టుకోలేకపోయింది. ఇటు పుట్టింటికి ఏం చేప్పాలో అర్థం కాలేదు.దీంతో ఆమె జీవితం ఉక్కిరిబిక్కిరైంది. పెళ్లైన రెండు నెలలకే భర్త టార్చర్ తో జీవితం మీద విరక్తి ఏర్పడింది. మనస్థాపంతో కుమిలిపోయింది. చివరకు ప్రాణాలు తీసుకునేలా దారుణ నిర్ణయం తీసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడింది.. భర్త వేధింపులతో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిన దారుణ ఘటన నగరంలోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో చోటుచేసుకుంది.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కె.పి.హెచ్.బి) కాలనీలోని ఓ బంగారు నగర దుకాణంలో సేల్స్ మాన్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ కు ఖమ్మం జిల్లాకు చెందిన పూజితకి ఏప్రిల్ 16న వివాహం జరిగింది. కొన్ని రోజుల వరకు బాగానే ఉన్న శ్రీనివాస్.. అనంతరం తన వక్రబుద్ధిని బయటపెట్టాడు.అదనపు కట్నం తీసుకురావాలని పూజితను వేధించడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా తన బంధువులతో కొన్నాళ్ల క్రితం పూజిత కూల్ డ్రింక్ తాగిన వీడియో చూపిస్తూ శ్రీనివాస్ నిత్యం వేధించేవాడు. భర్త వేధింపులు తీవ్రమవ్వడంతో నవవధువు పూజిత ఆదివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పెళ్లైన రెండు నెలలకే పూజిత తన ప్రాణాలను తీసుకోవడం అందరినీ కలచివేస్తోంది. పూజిత బంధువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పూజిత భర్త శ్రీనివాస్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు మొత్తం ఏడుగురు ఆమెను మానసికంగా వేధించారని ఆరోపించారు. పెళ్లికి 11 లక్షలు ఖర్చు చేయడంతోపాటు కట్నకానుకలు ఇచ్చామని.ఆ తర్వాత 10 లక్షలు కావాలని అత్తింటి వారితోపాటు భర్త వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.

భర్త శ్రీనివాస్‌తోపాటు ఆరుగురు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులు సైన్సు రంగాలలో అభివృద్ధి సాధించాలి



కాట్ అకాడమీ పోటీ పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులు

**చార్మినార్,జూన్ 23 ప్రభాతవార్త :**
విద్యార్థులు చదువుతో పాటు సైన్సు రంగాలలో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని కాట్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్.మహ్మద్ అన్వర్ తెలిపారు.కాట్ అకాడమీ నిర్వహించిన పోటీలలో గెలు పొందిన పలు లో బడ్జెట్ పాఠశాలలకు చెందిన పన్నెండు మంది విద్యార్థులను అకాడమీ తరుపున 26వ తేదీన మలేషియాలోని అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని తిలకించటానికి తీసుకెళ్తున్నామని తెలిపారు.పేద విద్యార్థులలో దాగి యున్న సృజనాత్మకతను వెలికి తీయటానికి కాట్ అకాడమీ కృషి చేస్తున్నదని ఆయన తెలియజేశారు. కిషన్‌బాగ్‌లో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా కాట్ అకాడమీ నిర్వహించిన పోటీ పరీక్షలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఎంపిక చేసి మలేషియా,బెంగుళూరు,కలకత్తాలోని అంతరిక్ష పరిశోధన కేంద్రాలను చూడటానికి తీసుకెళ్తున్నామని తెలిపారు. కాట్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులను విద్యాపరంగా చైతన్య పరిచే పలు కార్యక్రమాలను నిరహిస్తున్నామని ఆయన తెలియజేశారు.

### ఢిల్లీలో లాల్‌దర్వాజ బోనాల జాతర ఉత్సవాలు

**చార్మినార్,జూన్ 23 ప్రభాతవార్త :** ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఈ నెల 30,జూల్ 1,2, తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న లాల్ దర్వాజ సింహవాహినీ శ్రీ మహంకాళీ దేవాలయం బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్.వాకిటి శ్రీహరిని దేవాలయం కమిటి ప్రతినిధులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కన్వీనర్ జి.అరవింద్ కుమార్ గౌడ్, మాజీ చైర్మన్ కె.వెంకటేష్,సాంస్కృతిక కార్యదర్శి ఎ.వినోద్ కుమార్,ప్రచార కార్యదర్శి ఎస్.శేషు నారాయణ,గడ్డం రవిలు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు.

## భవిష్యత్ తరాలకు మొక్కలు నాటాలి



**అత్తాపూర్ జూన్ 23 ప్రభాతవార్త :** భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పలువురు బిజెపి నేతలు పేర్కొన్నారు.బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాని దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం రాజేంద్రనగర్ పరిధిలోని ఎర్రబోడ ,శివరాం పల్లి, రాజేంద్రనగర్ ,ఉప్పర్పల్లి,బుద్వేల్ గ్రామంలో పలువురు బిజెపి నేతలు మొక్కలు నాటారు. అనంతరం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి ,కోరని సదానంద్ ,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,బాబురావు,వాసు,రవీంద్ర,కోరని క్రాంతి ,శ్రీకాంత్ రెడ్డి,వనిత రెడ్డి, బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి,వెంకటేష్ ,రజినికాంత్, టీ.మల్లేష్ ,రాకేష్ గౌడ్ ,తిరుమలేష్,పద్మావతి,వేణు గోపాల్,తుంగ ఇంద్ర రెడ్డి ,సరితరెడ్డి ,రమణ,విజయ్ యాదవ్ ,రాజశేఖర్రెడ్డి,పవన్ , పవన్ రాజ్, జంగయ్య ,గైనేశ్వర్,పెంటయ్య,రవి, పాల్గొన్నారు.



ప్రపంచ మోటార్ సైకిల్ దినోత్సవం నేపథ్యంలో మహిళల బైక్ రైడింగ్‌లో పాల్గొన్న ఆర్.బిఫ్ ఉమెన్ సంస్థ

### తెలంగాణ సారస్వత పరిషత్తు కళాశాలలో తెలుగు కోర్సులు

**నాంపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** బొగ్గులకుంట తిలక్ రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల (సాయం కళాశాల)లో వివిధ తెలుగు కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య తెలిపారు. 1965లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగుభాషా సాహిత్యాల్లో పిడిసి (ప్రీ డిగ్రీ కోర్సు), బిఎ లాంగ్వేజెస్, ఎంఎ లాంగ్వేజెస్ కోర్సులు బోధింపబడుతున్నాయి. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పిడిసి కోర్సుకు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఎ లాంగ్వేజెస్‌లో డిగ్రీ ఆన్‌లైన్ పద్ధతి( దోస్త్) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయభాషగా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఎంఎ లాంగ్వేజెస్‌కు అర్హులు. పగటిపూట వివిధ ఉద్యోగాలు చేసుకుంటూ ఈ తెలుగు కోర్సులు చదువుకోవాలనే ఆసక్తి ఉన్నవారందరూ సాయంత్రం 5నుండి రాత్రి 9గంటల వరకు జరిగే ఈ కళాశాలలోచేరి తరగతులకు హాజరు కావచ్చు. ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు పండితులుగా, మీడియాలో జర్నలిస్టులుగా ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలుంటాయి. పూర్తి వివరాల కోసం కళాశాల 9441085114/9032812971 నంబర్లలో ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని కరస్పాండెంట్ జె.చెన్నయ్య తెలిపారు. ఈ కోర్సులు పూర్తిచేసినవారు తెలుగు పండితులు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల ఆచార్యులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారని తెలిపారు.

### నవరసభరితం సిరికాకొలనుచిన్నది నృత్యరూపకం

**రవీంద్రభారతి, జూన్ 23 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగసప్తస్వరం నిర్వహణలో ప్రఖ్యాత సినీకవి వేటూరి సుందరరామమూర్తి రచించిన సిరికాకొలనుచిన్నది పాటకు ప్రముఖ నృత్యకళాకారిణి స్మితామాధవ్ నృత్యరూపకం నవరసభరితమని సంస్థ కన్వీనర్ వి.ఎస్. రాజ్యలక్ష్మి అన్నారు. ఈమేరకు నృత్యరూపకం ఆహ్వానపత్రికను ఇక్కడ ఆవిష్కరించి పత్రికా విలేకరులకు అందజేసి వివరాలు తెలిపారు. గురువారం రాత్రి రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో ఈ నృత్యరూప ప్రదర్శన ఉంటుందని, బాలరామాయణంలో సీతగా నటించి అశేష ప్రజానీయ ప్రశంసలందుకొన్న ప్రముఖ నాట్యగురువు స్మితామాధవ్ 40మందికిపైగా తన శిష్యబృందంతో ప్రయోగాత్మకంగా తొలిసారిగా సిరికాకొలనుచిన్నది నృత్య రూపకాన్ని ప్రదర్శించనున్నట్లు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మాలక్ష్మి అధినేత యార్లగడ్డ హరీష్, విద్యావేత్త ప్రీతిరెడ్డి, సినీకవి భారవి, శాస్త్రవేత్త డా. జి.సతీష్‌రెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొంటారని, అధికసంఖ్యలో కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకలు విచ్చేసి ప్రదర్శనన ఆస్వాదించి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి



**అత్తాపూర్ జూన్ 23 ప్రభాతవార్త :**
ఉచిత వైద్యం ద్వారా టీబీ నివారణ సాధ్యమేనని ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిందని ఉమమహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు.టీబీ రహిత దేశ నిర్మాణ లక్ష్యంతో దేశవ్యాప్తంగా చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో టిబి విభాగం వారు పాండురంగా నగర్ బస్తీ దవాఖాన అర్బన్ హెల్త్‌లో వెల్‌ఫేర్ సెంటర్ వద్ద జనహిత వెల్‌ఫేర్ సొసైటీ సహకారంతో టిబి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ ఆరుణ ,డాక్టర్,జాఫర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....టీబీ పూర్తిగా నయమయ్యే వ్యాధి ఈ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెచడం చాలా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో అభిలాష్,నరేష్ కుమార్, రహ్మాన్,మధుబానీ తమి,కిరణ్ కుమార్,హనుమంత్ రావు, ఆశావర్కర్లు,నర్సులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు



**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 23, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కొర్రెముల రెవెన్యూ పరిధిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు సోమవారం కూల్చివేశారు. మున్సిపల్ పరిధి కొర్రెముల ఏక శిలానగర్ వెంచర్‌లో సర్వేనెంబర్లు 739, 740, 741,742 తదితర నెంబర్లలోని దాదాపుఏడుఎకరాల 16గుంటల భూమి చుట్టూ నిర్మించిన ప్రహరి గోడను హైడ్రాఅధికారులు కూల్చివేశారు. ఏకశిలా వెంచర్‌లో నకిలీపత్రాలుసృష్టించి వ్యవసాయ భూములుగా పాస్‌బుక్‌లు పొందారని ఏకశిలా వెంచర్‌ప్లాట్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఏకశిలా వెంచర్ దాదాపు ఏడు ఎకరాలచుట్టూ నిర్మించిన ప్రహరిగోడను హైడ్రా అధికారులు కూల్చివేశారు. కూల్చివేత సందర్భంగాహైడ్రాఅధికారులతోపాటుస్థానికపోలీసులుగట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. అధికారులు జేసీబీ యంత్రాల సహాయంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కూల్చివేత పనులు సాగాయి. హైడ్రా కూల్చివేతల పట్ల ఏకశిలా వెంచర్ బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

## 5 లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి, జూన్22, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన ఎండి ఆరిఫ్ కూతురు సమ్రీన్ బేగం కు గుండె శాస్త్ర చికిత్స కోసం ఆదివారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాస్పిటల్ ఖర్చులకోసం 5లక్షల రూపాయల ఎల్‌ఓసిని అందజేశారు. సమరీన్ బేగం కు గతంలో ఐదు లక్షల రూపాయల ఎల్‌ఓసిని ఇవ్వడంతో అది మంజూరు అయిందని మొత్తం 20 లక్షల రూపాయలతో కొటేషన్ ఇవ్వడం జరిగింది. గుండె చికిత్స కోసం ఆస్పత్రి ఖర్చులకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆదుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు కొనియాడారు. అనంతరం వెల్జల్, వెంకటాపురం, అంతారం, జూపల్లి, చౌదరపల్లి, మాదయపల్లి, సంగాయపల్లి గ్రామల విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని ఏం ఎల్ ఏ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, వెల్జల్ వేద్రాది లక్ష్మి నరసింహ స్వామి ధర్మకర్త శ్రీనివాసమూర్తి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, నాయకులు అంజయ్య విష్ణు గౌడ్ అజీజ్ తదితరులున్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగికి ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యాయులు

**రంగారెడ్డి అర్బన్ జూన్ 23 ప్రభాతవార్త** :మాడుగుల మండల విద్య వనరుల కేంద్రంలో పనిచేస్తున్నటువంటి ఎంఐఎస్ కోఆర్డినేటర్ , నాగిళ్ల లక్ష్మయ్య కు కాలుకు ఇన్ఫెక్షన్ సోకి ఉప్పల్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు ఖర్చులకు 5 లక్షలు అయినవి అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం మండలంలోని పని చేసి ఇతర మండలంలో పనిచేస్తున్న ,గతంలో ఇక్కడ పని చేసిన చేస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగెజిటెడ్‌కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూకలిసి ఒక లక్ష 14 వేల రూపాయలు మండల విద్యాధికారి శ్రీ వి .సర్దార్ నాయక్ ద్వారా లక్ష్మయ్యకు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు బాల నారాయణ పి ఆర్ టీయూసంఘం నాయకులు సుధాకర్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు జానకిరామ్ సార్, యూ టీ ఎఫ్ నాయకులు దేవయ్య, ఎస్ టీ యూ నాయకులు, నవీన్ టీపీయూ ఎస్ నాయకులు ఆంజనేయులుస్వప్న, నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సీఆర్పీ మండల అధ్యక్షుడు యాదగిరి, సిఆర్పిలు మధునాయక్ జలంధర్ రెడ్డి ,కంప్యూటర్‌ఆపరేటర్ తిరుపతి, మెసెంజం "స్వాతిపాల్గొన్నార ఆర్థికసాయంఅందించిన అందరికీప్రత్యేకంగాధన్యవాదాలు తెలిపారు.

## జ న సంఘం వ్యవస్థాపకులుడాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

**షాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** జాతీయవాద నాయకుడు, గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కలల సహకారానికి అందరం కృషి చేద్దామని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని షాబాద్ మండల పరిధిలో సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు మద్దూరు మానయ్య, పార్టీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశా ఐక్యత, సంరక్షణ తమ కర్తవ్యంగాభావించిఅందుకోసంజనసంఘం స్థాపించిన మహనీయుడన్నారు. ఆయన ఆశించిన దేశ ఐక్యత కోసం అందరం కలిసికట్టుగా చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, వైభవ్ రెడ్డి, నాయకులు అనంతం, నాగర్‌గూడా పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్, పాల్గొన్నారు

## చిట్కా వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**షాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** జీవాలకు సీజనల్‌లో వ్యాపించే చిటుక వ్యాధి నివారణకు ముందస్తుగా టీకాలు వేయించాలని రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని లక్ష్మణరావు గూడలోగొర్రెలకు, మేకలకుచిటిక వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో వ్యాధినిరోధక టీకాలు జీవాలకు వేస్తే రోగాలు రాకుండా నిరోధించవచ్చు అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పశువైద్యసిబ్బంది బాలరాజు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, రైతులు పాల్గొన్నారు

## నవనిర్మాణ సమాజం కోసం కృషి చేసిన మహనీయులు అంబేద్కర్



**కుల్కచర్ల, జూన్ 23, ప్రభాతవార్త :** నవనిర్మాణ సమాజం కోసం కృషి చేసిన మహనీయులు అందరికీ ఆదర్శప్రాయుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అవివేకమని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పిఎసిహెచ్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు స్వేరో సభ్యులు ప్రజాసంఘాల నాయకులు కుల్కచర్ల మండలం పుట్టా పహాడ్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల ు శిక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సంఘ విద్రోహశక్తుల ు ప్రోత్సహించే వ్యక్తుల ు వ్యవస్థల ు రూపుమాపాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు ఇకముందు జరగకూడదని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఈ రాములు అడ్వకేట్, మొగులయ్య, లక్మాపూర్ శ్రీనివాస్ స్వేరో, వినోద్ కుమార్, జాఫర్ పల్లి వెంకటన్న, బుగ్గన, బుచ్చన్న, నరేందర్, వై రాములు, ఎర్రంపల్లి శ్రీనివాస్, వెంకట రాములు, బోరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరపాలి: డికె.అరుణ డిమాండ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్23 :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం చాలా దారుణమని, దీనిపై సీబీఐ విచారణ చేపట్టాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలోబిజెపి బూత్ కార్యకర్తల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందెబాబయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకేఅరుణమాట్లాడుతూఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం అసమంజసనీయమని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై గతం నుండి ఫిర్యాదులు చేస్తూనే వచ్చానని గుర్తు చేశారు. భార్యాభర్తల మధ్య జరిగిన సంభాషణలు కూడా రికార్డు చేశారని, ఇది దుర్మార్గమైన చర్య అని వ్యాఖ్యానించారు. రాజకీయ కారణాలు చెప్పి సాధారణ కార్యకర్తల ఫోన్ నెంబర్లు కూడా ట్యాపింగ్ చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఏయే ప్రాంతాల్లో ట్యాపింగ్ జరిగాయో, దీని వెనక ఎవరున్నారో వారు బయటకు రావాలంటే దీనిపై సీబీఐ విచారణ జరగాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెంది మహేందరన రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, మెహన్‌సింగ్, విజయభాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, అశోక్,



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## బనకచర్లతో రాష్ట్రానికి నష్టం జరగనివ్వం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్ :** బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం జరగనివ్వమని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ విషయంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడారని, ఇక్కడి సమస్యలను ప్రస్తావించడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో స్పష్టంగా వివరించినట్లు తెలిపారు. ఈ విషయంలో కేంద్రానికి కూడాస్పష్టతఉందని, ఈప్రాజెక్టు మాత్రమే కాదు తెలంగాణకు సంబంధించిన ఏప్రాజెక్టు విషయంలోనైనా తెలంగాణకు అన్యాయం జరగకుండా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నేతలు అందె బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## గోల్కొండ తొలి బోనాలకు ఆహ్వానం

**షాబాద్, జూన్ 23, ప్రభాతవార్త:** ఈ నెల 26న గోల్కొండలో నిర్వహించే మొదటి బోనల ఉత్సవాలకు రావాల్సిందిగా చేవెళ్లఎమ్మెల్యే కాలే యాదయ్యకు కుమ్మరి సంఘం నాయకులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిద్యం గుడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య ఎమ్మెల్యే కాలే యాదయ్యకు. ఆహ్వానపత్రిక సోమవారం ఆయన నివాసంలో అందజేసిమాట్లాడారు. బోనాలఉత్సవాలకు కుమ్మరి సోదరులు భారీ సంఖ్యలోతరలిరావాలని, రాష్ట్రమంత్రివర్యులు కొండసురేఖ, పొన్నం ప్రభాకర్ హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య. శంకర్ శ్రీనివాస్‌మల్లేష్ కుమార్‌దర్శన్ గిరి హనుమంతరావు పాండు తదితరులున్నారు.

## మొక్కలు నాటిన బిజెవైఎం నాయకులు

**కొత్తూరు, ప్రభాతవార్త, (జూన్23 :** జాతీయ భావజాలంతో సాగిన చెట్టు నాటే కార్యక్రమం కొత్తూరు బీజేవైఎం ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ స్థాపకుడు, దేశభక్తి మార్గదర్శి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా సోమవారం మండల పరిధిలోని ఎస్.బి.పల్లి గ్రామంలో మండల యువమోర్చ అధ్యక్షుడు అంబటి శ్రీశైలం ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించుకుంటూ జామ మొక్కను నాటారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా అన్న విప్లవాత్మక నినాదాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు జాతీయ సంస్కృతి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంబటి శ్రీశైలం తెలిపారు.

## డ్రగ్స్ మానండి.. జ్ఞానం సాధించండి

**కొత్తూరు, ప్రభాతవార్త, జూన్23 :** స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డగ్స్‌పై కొత్తూరు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ పోలీసు సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల విద్యపై మనస్సు నిలవక చెడు అలవాట్లలో పడిపోతారని, ఆరోగ్య సమస్యలుతలెత్తికుటుంబ సభ్యులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని వివరించారు. డ్రగ్స్‌కు బానిస అయితే కుటుంబానికి, సమాజానికి తలవంపు అవుతారని హెచ్చరించారు. విద్యార్థులు మంచి పాఠశాల విద్యనుఅభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజం అనే సందేశంతో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థుల్లో చైతన్యాన్ని కలిగించేలా మార్గనిర్దేశం చేశారు.

### బి ఆర్ఎస్ నాయకుని పరామర్శించిన మాజీ ఎంపిపి

**తలకొండపల్లి జూన్ 22, ప్రభాతవార్త.,** తలకొండపల్లి మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ నాయకులు మొగిళ్ల నరసింహను ఆదివారం నాడు తలకొండపల్లి మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల మొగిలిన నరసింహ భార్య అనారోగ్యానికి గురై మృతి చెందింది. దీంతో అతన్ని పరామర్శించి వ్యక్తిగతంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కట్టు మల్ల మధు, బాలరాజు తదితరులు న్నారు.

## శ్రీఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

**శామీర్‌పేట, జూన్ 23, ప్రభాతవార్త**లక్ష్మాపూర్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగినట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఈ చోరీ సంఘటన జరిగింది. శామీర్‌పేట పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం లక్ష్మాపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీస్వామి వారి వెండి ఆభరణాలు (అలంకరణలు) వెండి కిరీటం, పాదాలు, కంఠం, వడ్డాలం, తోక మొత్తం సుమారు 60తులాల వరకు వెండి అలంకరణలు చోరీ జరిగినట్లు తెలిపారు. ఆలయంలో నిత్యపూజలు జరుగనున్నట్లు, పూజారి ఆదివారం సాయంత్రం 7.30గంటల సమయంలో పూజా దీపారాదన చేసి గుడి తలుపులు వేసి తాళం వేసి ఇంటికి వెళ్లినట్లు, తిరిగి సోమవారం ఉదయం 6గంటల సమయంలో ఆలయంకు పూజారి వచ్చే సరికి గుడి తలుపుల తాళం విరగొట్టి ఉన్నట్లు, వెండి ఆలంకరణలు చోరీకి గురైనట్లు గుర్తించి స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు విచారణ జరిపారు. గుర్తు తెలియని దొంగలు ఆలయంలో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆచారి సేవా సమితి ఆర్థిక సాయం

**తలకొండపల్లి జూన్ 22, ప్రభాతవార్త,.** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన అగముని అంజమ్మ (70), వృద్ధురాలు శనివారం రాత్రి అనారోగ్యానికి గురై మృతి చెందింది. ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులను గ్రామానికి చెందిన ఆచారి సేవా సమితి నాయకులు పరామర్శించారు. వారి దహన సంస్కారాలకు ఆమె కుమారుడు అగముని శంకర్‌కు 2500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అగముని అంజమ్మ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మెదక్ పల్లి గ్రామంలోని వారి ఇంటిలో మృతి చెందింది. గత పది నెలల క్రితం వారి చిన్న కుమారుడు అగముని మచ్చందర్ మృతి చెందాడు. ఒక సంవత్సరం లోపలనే ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతోగ్రామస్తులు, కుటుంబ సభ్యులు కన్నీరు మన్నీరయ్యారు. ఈకార్యక్రమంలో తిక్కలమల్లేష్ ,బోయ నరేందర్, శానమినీ సంతోష్, ప్రవీణ్ గౌడ్, శానమోని విష్ణు, టిమల్లేష్, శీను, నవీన్‌గౌడ్ ఉన్నారు.

## బాధ్యతలు చేపట్టిన విజయ్‌కుమార్ ఉపాధ్యాయ్



**చేవెళ్ల జూన్ 23, ప్రభాతవార్త**

చేవెళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ బాధ్యతలు తీసుకున్నారు. సోమవారం చేవెళ్ల కోర్టులో నూతనంగా బదిలీపై వచ్చిన విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ పదవి బాధ్యతలు చేపట్టారు అచ్చంపేట్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ చేవెళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా బదిలీపై రావడంతో చేవెళ్ల బార్ అసోసియెషన్ స్వాగతం పలికింది. కోర్టు యొక్క పరిస్దితులను నూతనంగా వచ్చిన జడ్జీవిజయ్ కుమార్ ఉపాధ్యాయ్‌కు చేవెళ్ల న్యాయవాదులు వివరించారు. చేవెళ్లబార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌ప్రభాకర్‌రెడ్డి, ఎజిపిగీతవనజాక్షీ, ట్రెజరర్ రవీరందర్‌రెడ్డి, లైబ్రేరియన్ మల్లేష్, ఎగ్జిక్యూటివ్ వెంబర్స్ తలారిప్రకాష్, శివారాజ్‌గౌడ్, సిహెచ్ రవీందర్, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఇళ్ళు నిర్మించుకోవాలి



**పెద్దేముల్, జూన్ 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవాలని యంపిడిఓ రతన్‌సింగ్ అన్నారు. సోమవారం మండలంలోనిపెద్దేముల్, పెద్దేముల్‌తాండా, బుద్దారం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళమార్కౌట్‌ను (ముగ్గులను) వేసారు. ఈసందర్భంగా యంపిడిఓ రతన్‌సింగ్ మాట్లాడుతూగూడులేని పేదలకు సొంతింటి కలను సాకారం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రదేశపెట్టారని అన్నారు. లబ్దిదారులుఇట్టి అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని అన్నారు. హౌసింగ్ ఏఈ అబ్దుల్ రహీమ్, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి, రియాజ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహీళా అధ్యక్షురాలు శోభారాణి, మార్కెట్ కమిటిమాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, మాజీఉపసర్పంచ్‌గోపాలక్రిష్ణ, నాయకులు ఆనందచారి, కారోబార్ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## సర్కారు బడులను ఆదర్శ పాఠశాలలుగా చేయండి

**తలకొండపల్లి జూన్23, ప్రభాతవార్త,** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ని వెల్జాల్ హైస్కూల్ ను తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ సోమవారం నాడు ఆకస్మికంగా ఉదయం 10:00 గంటలకు సందర్శించారు. ఈ సందర్భంగా హైస్కూల్ పరిసరాలను ,వివిధ తరగతిగదులను, కాంఫౌండ్‌వాల్, టాయిలెట్ సౌకర్యం పరిశీలించారు. ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, వేద్రాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ , వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ లు బి. నర్సింలు, ఎంఏ. అజీజ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు నసీం సుల్తానా ,జిల్లాపరిషత్‌బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ప్రైమరీపాఠశాల ప్రధానోపాధ్యాయురాల లావణ్య)పరమేష్‌ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్ ,నాయకులు, పి అశోక్ బాబు, టీ ప్రదీప్ రెడ్డి వద్దే రాజు, శ్రీరామ్ రెడ్డి, జె .నరేష్ , చిలకం రవి, ఎ.రవీందర్ గౌడ్, ఇంద్రకంటి రాములు గౌడ్, ఎం రవీందర్ గౌడ్

# చిన్న చిత్రాలను ప్రేక్షకులు అదరించాలి

**సిని పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంది**

**చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి పిలుపు**

**చేవెళ్ల జూన్ 23, ప్రభాతవార్త :** చిన్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలని, చిన్న సినిమాలతో ఎంతో మంది జూనియర్ ఆర్టిస్టులకు ఉపాధి కల్గుతుందని చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ప్రసాద్ థియేటర్‌లో ఎస్ఎస్ మీడియా సంస్ద అద్వర్యంలో పమరపద సోపానం సీనిమా ప్రీ రిలీజ్‌కు ముఖ్య అతిథిగా చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి పాల్గోన్నారు. పమరపద శోపానం సినిమాను టీజర్‌ను రిలీజ్ చేశారు ఈ సందర్బంగా చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లిమాలతీక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తక్కువ బడ్జేట్‌తో సినిమాలను తీయడంసి. కళ్యాణ్, ప్రోడ్యూసర్‌శివలకుమాత్రమే సాద్యమన్నారు. చిన్నసినిమాలను తీస్తు చిత్రపరిశ్రమలోని జూనియర్ ఆర్టిస్టులకుగర్తింపును తీసువువస్తూవారికి ఉపాధిని సైతం కల్పిస్తున్నారన్నారు. సినిమా ఆర్టిస్టుల కష్టాలను అధిగమింగి సినిమా రంగంలో ముందుకు వస్తున్నదుకు వారిని ప్రోత్సహించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సిని పరిశ్రమకు ప్రభుత్వంఅన్నిరకాలుగాప్రొత్సహిస్తుందన్నారు. సినీపరిశ్రమఅభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. పరమపద సోపానం సినిమా జూలై 11న రిలీజ్ కానుందని ప్రతిఒక్కరు సినిమానుచూసి అదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిని హిరో అర్జున్, హిరోహిన్ జెన్ని పర్, ప్రోడ్యూసర్ గుడిమెట్ల శివ ప్రసాద్, డైరెక్టర్ నాగశివ, మ్యూజిక్ డైరెక్టర్ డేవిడ్, ఆర్టిస్టులు బిళ్ల ప్రసాద్, కోటేశ్వర్‌రావు పాల్గోన్నారు.



పరమరపద సోపానం సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమంలో పాల్గోని మాట్లాడుతున్న చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ గంగాధర్



**కడ్తాల్, జూన్ 23, ప్రభాత వార్త :** మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం సోమవారం కడ్తాల్ మండల పరిధిలోని అనుమసుపల్లి గ్రామ సమీపంలో ది ఎర్త్ సెంటర్ లో స్థానిక విద్యార్థులకు కడ్తాల్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ అవగాహన తరగతులను నిర్వహించారు. అనంతరం జూన్ 26 నాడు ఉదయం కడ్తాల్ మండల పరిధిలో నిర్వహించబోయే ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సిఐ గంగాధర్ అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణసంస్థ తెలంగాణపోలీస్‌శాఖవారు సంయుక్తంగా నిర్వహించబోయేర్యాలీకివిద్యార్థులు, యువకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏఎస్ఐ బాలరెడ్డి, ఉపాధ్యాయులుసిజిఆర్‌సంస్థప్రతినిధులు జ్ఞానేశ్వర్, రజనికాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెరవేరుతున్న పేదోడి సొంతింటి కల



**చౌడాపూర్ జూన్ 23 ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల పరిధిలోని భజ్య నాయక్ తండా, కన్మన్ కాల్వ, కిష్టంపల్లి గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసి, ఇండ్ల నిర్మాణానికిమండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆద్వర్యంలో భూమి పూజచేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎల్పటి అశోక్‌కుమార్ మాట్లాడుతూ, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్స్ అందించామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లను తప్పకుండా కేటాయిస్తామన్నారు. పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడంతో పేదోడి సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చిందని సంతోషం వ్యక్తం చేశారు..మొదటి విడతలో లబ్ది పొందని వారు నిరాశ చెందకూడదని, రెండవ విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు..ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, ఎఎంసి వైస్ చైర్మన్‌రామ్మోహన్‌శర్మ, జిల్లా ఎస్టి అధ్యక్షులుశివరం నాయక్, మండల ఉపాధ్యక్షులు నరసింహనాయక్, సుదర్శన్ రెడ్డి, మండలయూత్‌కాంగ్రెస్‌అధ్యక్షులురాము, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, వెంకటయగౌడ్, రమేష్, దశరథంనాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## రైతుభరోసా సంబరాలను విజయవంతం చేయండి

**సిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**కడ్తాల్, జూన్ 23, ప్రభాత వార్త :** అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను విజయవంతం చేయాలని, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పార్టీ శ్రేణులకు, రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు, అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలను మంగళవారం విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని, పెద్ద ఎత్తున్న రైతులతో కలిసి పండుగల ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసి, 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం..

**దుద్యాల్, జూన్23, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకువరం లాంటివని దుద్యాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఅవుటిశేఖర్ పేర్కొన్నారు. సోమవారం నాడు మండలంలోని కుదురుమల్ల గ్రామానికి సంబంధించిన మొదటి విడతలో43 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల ు అందజేశారు. అర్హులైన నిరుపేదల ు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారికి విడతలవారీగా గూడు కల్పించే విధంగా అన్ని ఏర్పాట్ల ు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింలు, మాజీ సర్పంచ్ రఘుపతి, మాజీ ఎంపిటిసి జనార్దన్ గౌడ్, యాదవ రెడ్డి, గడ్డమీది రాములు, లాలు, రాములు, మాధవ్, సూర్య ప్రకాశ్ రెడ్డి, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి ఎల్ఓసి అందజేత

**దుద్యాల్, జూన్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుదురుమల్ల గ్రామానికి చెందిన దోరేపల్లి నరసయ్య గౌడ్ రూ.50 వేల సీఎం సహనిధి ఎల్ఓసి చెక్కు ను కుటుంబ సభ్యులకు దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవుటి శేఖర్ అందజేశారు. నరసయ్య గౌడ్ కు ఆరోగ్యం బాగా లేనందున గత కొన్ని రోజులుగా నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. నరసయ్య గౌడ్ ఆర్థిక స్థితి బాగా లేనందున మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుండి ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణ,జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకే ప్రాధాన్యం

**కొత్తూరు, ప్రభాతవార్త, జూన్23 :** ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందించేందుకు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కుమ్మరిగూడలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పైప్‌లైన్ పనులను కుమ్మరి అశోక్ ఇంటి నుండి పిచ్చకుంట్ల అరుణ ఇంటి వరకు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు మున్సిపాలిటీ అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు పీర్లగూడెం మాధవి, గోపాల్ గౌడ్, జె.అనిత శ్రీనివాస్ గౌడ్, పి.సోమ్లా నాయక్, బి.యాదయ్య, శంషాబాద్ ఆనంద, కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి ఆంజనేయులు, పీర్లగూడెం శ్రీశైలం, కుమ్మరి వెంకటేష్, బండారి రామకృష్ణ, పీర్లగూడెం లక్ష్మయ్య, గొల్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతియాగము..అన్నప్రసాదం

**ఘట్‌కేసర్, జూన్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంలో సోమవారం 8వ విశ్వశాంతి యాగము ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా అర్చకులు శ్యామ్‌కుమార్, మహేశ్‌కుమార్‌ల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము నిర్వహించారు. లోకకళ్యాణార్థం ప్రతి నెలా మాస శివరాత్రి రోజు విశ్వశాంతి యాగము నిర్వహిస్తున్నామని దాతలు సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, కంట్లం శివకుమార్‌లు కోరారు. ఈసందర్భంగా యావపురం విజయశ్రీ–శ్రీనాథ్ (న్యాయవాది) ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భకు _లు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు.